## ఎమ్మెల్యే ఆనంద్ తల్లి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి ప్రసాద్



ఎమ్మెల్యే ఆనంద్ తల్లి ఆశీస్సులు తీసుకుంటున్న మాజీ మంత్రి ప్రసాద్

**ప్రభాతవార్త ,వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారారాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాతృమూర్తి సాయమ్మను కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కు మార్ కలవడం ఆసక్తికరంగా మారింది. సోమవారం ధారూర్ మండలం కేరెల్లిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఉన్న సాయమ్మను కలిసిన ప్రసాద్...తనను ఆశీర్వదించాలని కోరారు.వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని దీవించాలన్నా రు.దాంతో ఆమె చిరునవ్వు చిందించారు. ప్రసాద్ వెంట ఉన్న కార్యకర్తలు కూడా ఎమ్మెల్యే తల్లితో మాట్లాడారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## ఆసరా పెన్షన్ కార్డులను ఓపెన్ చేసిన మంత్రి సబితారెడ్డి



నూతన పెన్షన్ కార్డులను ఓపెన్ చేస్తున్న మంత్రి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లాకు మంజూరైన కొత్త పింఛన్లు 54,661 ఆసరా పెన్షన్ కార్డులను సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఓపెన్ చేయడం జరిగింది. పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేల ద్వారా వారి వారి నియోజకవర్గాల్లో సెప్టెంబర్ 2న పంపిణీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీవో అధికారి పి.ప్రభాకర్, డీపీఎం పెన్షన్ సూర్యనారాయణ, ఆసరా సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేస్తున్న జడ్పిచైర్‌పర్సన్,ఎమ్మెల్యే

**శంషాబాద్ ఆగస్టు29, ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లాలో అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు జడ్పిచైర్‌పర్సన్ అనిత రెడ్డి స్పష్టం చేశారు. శంషాబాద్ మండలంలోని నానాజీపూర్,మదనపల్లి,పాత తండ,ముచ్చింతల గ్రామాలలో నిర్మించిన పలు భవనాలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీనీ వారు ప్రారంభించారు.నానాజీపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సిసి రోడ్లను,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించిన అనంతరం సర్పంచ్ అయినాల కల్పనా సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనితరెడ్డి ప్రసగించారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఈసారి ఆయనను గెలిపించి మంత్రి పదవి వచ్చేలా ఆశీర్వదించాలని కోరారు.అనంతరం ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నిరంతరం ప్రజల్లో ఉంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నానని అన్నారు.ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అయినప్పటికి ఇంకా చేయాల్సి న కార్యక్రమాలు కూడా ఉన్నాయని వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు.పెన్షన్లు ,రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,నానాజీపూర్ సర్పంచ్ కల్పనా సింహారెడ్డి,ఉప సర్పంచ్ కృష్ణ, ఎంపిటిసి క్రాంతి కుమార్,సింగిల్ విండో చైర్మన్లు బి.సతీష్,బి.దావణాకర్ గౌడ్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మాచర్ల మోహన్ రావు,మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్ పాషా,పార్టీ నాయకులు కొత్త యాదగిరి రెడ్డి,చెక్కల చంద్రశేఖర్, రామ్ గోపాల్,గుండాల విశ్వనాత్,నేరటి శేఖర్,శివాజీ,దర్గా సత్తయ్య, అయినాల రాంరెడ్డి,మాజీ ఎంపిటిసి అంజయ్య,మాజీ సర్పంచ్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# హెలికాప్టర్‌లో కెసిఆర్...
# మల్లారెడ్డికి నిరాశ

- పెద్దపల్లికి హెలికాప్టర్‌లో వెళ్లిన సిఎం కెసిఆర్
- నిరుత్సాహంలో టిఆర్ఎస్ శ్రేణులు
- రాజీవ్‌రహదారిన సిఎం వస్తారని శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద స్వాగతం పలకటానికి భారీ ఏర్పాట్లు
- గంటల తరబడి ఎదురు చూసి వెనుతిరిగిన గులాబి శ్రేణులు, ప్రజాప్రతినిధులు



నగరం నుంచి రాజీవ్‌రహదారిన సిఎం కెసిఆర్ వస్తారని, శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద ఆగుతారని వేధిక స్వాగత ఏర్పాట్లు చేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎమ్మెల్సీ,టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు



శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద సిఎం కెసిఆర్‌కు స్వాగతం పలకటానికి చేరుకున్న టిఆర్ఎస్ శ్రేణులు, అక్కడే రాజీవ్‌రహదారిన పోలీసు బందోబస్తు ఉన్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

నగరం నుంచి పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి సిఎం కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా బయలు దేరారు. అయితే రాజీవ్‌రహదారిన సిఎం కెసిఆర్ (బస్సు) కాన్వాయ్ వస్తుందని భావించారు. తీరా చివరి నిమిషంలో హెలికాప్టర్ ద్వారా వెళ్లినట్లు సమాచారం అందింది. అంతలోపే నగరం నుంచి సిఎం ఖాళీ కాన్వాయ్ (వాహనాలు) శామీర్‌పేట కట్టమైసమ్మ రాజీవ్‌రహదారిన వద్ద నుంచి వెళ్లటంతో అంతా షాక్ అయ్యారు. సోమవారం ఉదయం సిఎం కెసిఆర్ రాజీవ్‌రహదారిన వస్తూ శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద ఆగుతారని భావించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డికి నిరాశ ఎదురైంది. టిఆర్ఎస్ శ్రేణులు,పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు కూడ గంటల తరబడిగా సిఎం రాక కోసం ఎదురుచూసి ఆయన హెలికాప్టర్ ద్వారా వెళ్లారని సమాచారం అందటంతో నిరాశకుగురై నిరుత్సాహంతో వెళ్లిపోయారు. సిఎం కెసిఆర్‌కు స్వాగతం పలకటానికి వచ్చిన మంత్రి మల్లారెడ్డి ముందుగా శామీర్‌పేట పెద్ద చెరువుకట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత రాజీవ్‌రహదారి పక్కన చెరువుకట్ట వద్ద సిఎంకు స్వాగతం పలకటానికి ఏర్పాటు చేసిన వేధిక వద్దకు చేరుకున్నారు. అయితే సిఎం కెసిఆర్ శామీర్‌పేట పెద్ద చెరువువద్ద ఆగుతారని భావించారు. పెద్దపల్లి జిల్లాకు కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించటానికి వెళ్తున్నందున మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్‌కు స్వాగతం పలకటానికి భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గంతో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి టిఆర్ఎస్ నాయకులు,పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట వద్దకు చేరుకున్నారు. అయితే ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.40గంటల వరకు మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేక్‌గౌడ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, మరి కొందరు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు స్వాగతం పలకటానికి విచ్చేయటం జరిగింది. సిఎం కెసిఆర్ వస్తారని, ఆగుతారన్న సంతోషంలో మంత్రి మల్లారెడ్డి బ్యాండ్ చప్పుడు ఏర్పాటు చేయించి ఆటపాట (డ్యాన్స్)లో టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొనటం వారిని మంత్రి ఉత్తేజపరిచారు. తీరా మధ్యాహ్నం రాజీవ్‌రహదారిన సిఎం కెసిఆర్ రావటం లేదని, హెలికాప్టర్ ద్వారా పెద్దపల్లి జిల్లాకు బయలు దేరారని తెలిసి అందరు ఆశ్చర్యపోయారు. గులాబి శ్రేణులంతా నిరాశ,నిస్పృహలో పడ్డారు. గులాబి శ్రేణులు అంతా తీవ్ర నిరుత్సాహంకు, అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం అయిన తరువాత ఒక్క సారి కూడ శామీర్‌పేట పెద్ద చెరువువద్ద ఆగలేదు,చెరువును సందర్శించలేదు. శ్రీకట్టమైసమ్మ అమ్మవారిని కూడ దర్శించుకోలేదని పలువురు పేర్కొనటం జరిగింది. సిఎం కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కు (వ్యవసాయక్షేత్రానికి) ఈ శామీర్‌పేట రాజీవ్ రహదారిననే రాకపోకలు నిర్వహించటం జరుగుతుంది. అయితే ఈ సారి అయిన పెద్దపల్లి జిల్లాకు వెళ్తూ శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ వద్ద ఆగుతారని అందరు భావించారు. మంత్రి మల్లారెడ్డి చేసిన స్వాగత వేధిక, ఏర్పాట్లను చూసి సిఎం ఖచ్చితంగ ఆగుతారని భావించారు. తీరా సిఎం రాజీవ్‌రహదారిన (రోడ్డుమార్గం ద్వారా ) పర్యటన రద్దు జరిగి పెద్దపల్లికి నగరం నుంచే హెలికాప్టర్‌లో బయలు దేరటం రోడ్డుమార్గం ద్వారా వెళ్లకపోవటం అందరిని నిరాశకు గురిచేసి ఖంగు తినిపించిందని చెప్పవచ్చు. సిఎం పర్యటన రోడ్డు మార్గం ద్వారా రద్దు కావటంతో టిఆర్ఎస్ శ్రేణులంతా నిరాశతో ఇంటిబాట పట్టారు.

# కోటపల్లికి రూ.6.5 కోట్ల జడ్పినిధులు

- -అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- -ప్రజాసేవలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదు
- -జడ్పిచైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి



మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్‌పి చైర్‌పర్సన్



విద్యార్థీనులతో కరచాలనం చేస్తున్న సునితామహేందర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి/కొట్‌పల్లి ఆగస్టు 29, ప్రభాతవార్త:**

రెండున్నరేళ్ళలో కోటపల్లి కొత్త మండలానికి రూ.6.50 కోట్ల జడ్‌పి నిధులతో అభివృద్ధి చేసినట్లు జడ్‌పి చైర్‌పర్సన్ పట్నం సునితా మహేందర్‌రెడ్డి తెలిపారు. తన పదవి కాలం పూర్తయ్యేలోపు మండలంలోని అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. రూ. కోటి జడ్‌పి నిధులతో పూర్తి చేసిన యంపిడిఓ కార్యాలయాన్ని సోమవారం సునితారెడ్డి అట్టహసంగా ప్రారంభించారు. అంతకుముందు రాంపూర్ నుంచి యంపిడిఓ కార్యాలయం వరకు టిఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, బైక్‌లు,కార్లతో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. గంటన్నర పాటు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగా సమావేశంలో మాట్లాడుతూ..గత ప్రభుత్వం హయంలో మంత్రిగా ఉన్న మహేందర్‌రెడ్డి సిఎం కేసిఆర్ సహకారంతో కోటపల్లి మండలాన్ని చేస్తే తనకు అభివృద్ధి చేసే అవకాశం ప్రజలు కల్పించారని అన్నారు. ఎమ్మెల్సీ నిధుల నుంచి కూడా మరో 30 లక్షలు నిధులు పెట్టి మండల పరిషత్ కార్యాలయాన్ని మరింత ఆహ్లాదకరంగాతీర్చిదిద్దుతామని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. గ్రామాలకు నిధులు మంజూరు చేస్తే ప్రజాప్రతినిధులు, పేద ప్రజలు చాల సంతోషంతో తనపై ప్రెమాభిమానాలు చూపించడం మరిచిపోలేనని అన్నారు. గ్రామాలలో కమ్యునిటి భవనాలు మంజూరు చేసామని, అవి నిధుల కొరతతో అక్కడక్కడ అర్థాంతరంగా నిలిచిపోయాయని, వాటన్నింటిని పూర్తి చేస్తామని అన్నారు.అభివృద్ధికి ఎవరు అడ్డుపడిన ప్రజల సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు.

**సునితామహేందర్‌రెడ్డికి ఘన స్వాగతం :-** కోటపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రారంభించడానికి వచ్చిన సునితారెడ్డికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాకర్తలు ఘనస్వాగతం పలికారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులతో పాటు వికారాబాద్, తాండూరు నియోజకవర్గాల నుంచి టిఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదుల్లో భాగంగా జిల్లా అధనపు కలెక్టర్ తిరుపతిరావు, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియాతో కలిసి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలను వింటూ సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ అంశాలపై 15 వచ్చాయన్నారు. సిబ్బంది కోసం వివిధ రూట్లలో నుంచి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బసు స్సలను నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయంకు నడిపారు.

## వివిధ శాఖలకు గదులు,హాల్స్ ఏర్పాటు

-కొందరు అధికారుల్లో సంతృప్తి ...మరి కొందరి అసంతృప్తి

-కొత్త కలెక్టరేట్‌లో నెలకొన్న వైనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, ప్రభాతవార్త**

జిల్లా నూతన కలెక్టరేట్ భవనంలో వివిధశాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు కేటాయించిన గదులను,ఛాంబర్స్‌ను సరిచేసుకోవటంలోనే ఇంకా బిజీబిజీగానే ఉంటున్నారు. కొందరికి కేటాయించిన గదులు,హాల్స్,ఛాంబర్స్ అనుకూలంగ సౌకర్యంగా ఉండి సంతృప్తిలో అధికారులు,సిబ్బంది ఉండగ, మరి కొన్ని శాఖలకు కేటాయించిన గదుల,హాల్స్, ఛాంబర్స్ ఏర్పాటుకు అనుకూలంగ లేకపోవటం పట్ల కొందరు అధికారులు,సిబ్బంది అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కొన్ని శాఖలకు కేటాయించిన గదులు,హాల్స్ సరిపోవటం లేదని కొందరు అంటున్నారు. అయితే సౌకర్యాలు ఇంకా కల్పించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ప్రధానంగ నెట్ కనెక్షన్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది. విద్యుత్ సరఫరాకు పూర్తి కనెక్షన్స్‌కు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంది. పాత కలెక్టరేట్ కీసర నుంచి వాహనాల్లో శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని కొత్త కలెక్టరేట్‌కు పర్నిచర్‌ను,ఫైల్స్‌ను సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చేరుస్తున్నారు. పర్నిచర్‌ను, ఫైల్స్‌ను సరిచేయటంలో అధికారులు, సిబ్బంది బిజీగా ఉంటున్నారు. మరో వారం రోజుల వరకు అధికారులు, సిబ్బంది కొత్త కలెక్టరేట్‌లో ఏర్పాట్లలోనే ఉండే పరిస్థితి ఉందని చెప్పవచ్చు.

## కొత్త కలెక్టరేట్‌లో ప్రారంభమైన ప్రజావాణి

-28వినతులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు

-ప్రజల సమస్యలు అధికారులు సత్వరమే పరిష్కరించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, ప్రభాతవార్త**

జిల్లా నూతన కలెక్టరేట్ భవనంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. సోమవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని జిల్లా నూతన కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి,జాన్‌శ్యాంసన్‌లు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో వారితో పాటు డిఆర్‌ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ప్రజల నుంచి 28మంది వినతులు అందజేసినట్లు వారు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన వినతులు, ధరఖాస్తులు,ఫిర్యాదులపై వెంటనే జిల్లా సంబంధిత అధికారులు వాటిని సత్వరమే పరిష్కరించాలని వారు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి,జాన్‌శ్యాంసన్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ..నూతన కలెక్టరేట్‌కు వచ్చె వారి కోసం ఆర్టీసి బస్సులు నడపాలి

మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌కు ప్రజలు, ఉద్యోగులు కూడ రావటానికి ఆర్టీసి బస్సులు నడిపేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డికి, జాన్‌శ్యాంసన్‌లకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్,ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కె.ఏసురత్నంతో పాటు పలువురు నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి ప్రజలు, ఉద్యోగులు కలెక్టరేట్ ఆఫీస్‌కు రావాల్సి ఉంటుందని ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించటానికి సంబంధిత ఆర్టీసి డిపోల వారితో మాట్లాడి బస్సుల సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఆయనతో పాటు దళిత సంఘాల ఐక్యవేధిక కోఆర్డినేటర్ కె.నరహరి, డి.రాహుల్, బి.అశోక్‌లు పాల్గొని కోరారు.





మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలోని నూతన కలెక్టరేట్ భవనంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, శ్యాంసన్, పాల్గొన్న డిఆర్‌ఓ లింగ్యానాయక్

## వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి





శాంతి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**తాండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

వినాయక చవితి ఉత్సవ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. సోమవారం పోలీసుశాఖ ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్‌లో వివిధ శాఖల అధికారులు, వివిద పార్టీల నేతలు, వివిద సంఘాల నాయకులు, మైనార్టీ నేతలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, డిఎస్పీ శేఖర్‌గౌడ్‌తో పాటు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, గౌరవాధ్యక్షులు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, వివిద సంఘాల నాయకులు, అధికారులు పాల్గోన్నారు. ఈ సందర్బంగా సమావేశంలో పలు అంశాలపై పట్టణ ప్రముఖులు, ప్రతినిధులు, నేతలు, ఆధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వినాయక చవితి వేడుకల సందర్బంగా తీసుకోబోయే చర్యలపై చర్చించారు. ముందుగా హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిద సంఘాల నాయకుల మాట్లాడుతూ.. తాండూరులో ప్రతి పండగను కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటారని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందకు తమ వంతు కృషి చేస్తామని పేర్కోన్నారు. వినాయక చవితి సందర్బంగా 5రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వినాయక మండపాల సమీపంలో ఎలాంటి పారిశుధ్య ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చివేయాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి గోడవలు, తారతమ్యాలు లేకుండా వేడుకలు జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు చట్టానికి సహాకరించాలని కోరారు. చట్టాన్ని ప్రజలు ఎవరు చేతుల్లోకి తీసుకుని అవాంతరాలు సృష్టించరాదని, పోలీసులకు సహకరించాలని సూచించారు. ఏదైనా అవాంతరాలు జరిగినపుడు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని, ఇందులో ఇతరులు జోక్యం చేసుకుని సమస్యను పెంచవద్దని తెలిపారు. తాండూరులో ప్రతి పండుగలను హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకొంటారని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను కూడ ప్రశాంత వాతావరణంలో జరుపుకొని తాండూరుకు గర్వకారణంగా నిలవాలన్నారు. ఎట్టి పరిస్థితిలో డిజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సంపూర్ణ సహాకారం అందించాలని కోరారు. అంతకుముందు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ ఆద్వర్యంలో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను పట్టణ ప్రజలు, యువకులు భక్తి శ్రద్దలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. డిఎస్పీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు ప్రతిఒక్కరు తప్పక ఆన్‌లైన్ ద్వార పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు తప్పకుండా ఉండాలన్నారు. 5 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో ఎలాంటి అపోహలకు పోకుండా, సామరస్యంగా కలిసిమెలిసి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలకు అసౌకర్యం జరుగకుండా వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. మండపాల వద్ద సినిమాపాటలను, ఇతర మతస్తుల మనోభావాలను కించేపరిచేలా పాటలను పెట్టరాదని, భక్తి పాటలను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు చట్టానికి సహాకరించాలని కోరారు.కార్యక్రమంలో తాండూరు పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధి కారులు, వివిద సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, పలుస్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గోన్నారు.

## చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని హైతాబాద్ చౌరస్తాలో చందన్‌వెల్లి భూనిర్వాసితులు నిర్వహి స్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారంతో 30వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్బంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... భూనిర్వాసితులకు హక్కులు కల్పిస్తూ అనేక చట్టాలు ఉన్నప్పటికి వాటిని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. 2013 చట్టం ప్రకారం భూములు కోల్పోయిన వారికి అన్ని హక్కులు కల్పించాలన్నారు. భూములు కోల్పోయి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు వెంటనే న్యాయం చేయాలన్నారు. ఈ భూములను అతి తక్కువ ధరకు ప్రభుత్వం కొని పరిశ్రమలకు ఎక్కువ ధరకు అమ్ముకుని ప్రభుత్వం వ్యాపార సంస్థగా మారిందన్నారు. తమకు పరిహారం అందేవరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఓబీసీ జిల్లా కార్యదర్శి మాణెయ్య, నాయకులు ఆంజనే యులు,భూనిర్వాసితులు అంతయ్య, అంజయ్య, బాలయ్య,దయాకర్,రవి యాదయ్య,ప్రవీణ్,రజినీకాంత్,ఎల్లేష్,శోభా,బాలమ్మ,పద్మమ్మ, కమలమ్మ, గిరిబాబు, నర్సింలు,భాగ్యమ్మ, హన్మంత్, చంద్రు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి


కౌన్సిలర్‌కు మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న దృశ్యం

## మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి : కౌన్సిలర్

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్స హించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 16వ వార్డు కౌన్సిలర్ తల కొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాలుష్యం నివారణకు మట్టి గణపతి విగ్రహాలు ఎంతో మేలు చేస్తా యన్నారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు బాబు, చందు, రమేష్, యాదగిరి, మల్లేశం, మహేష్, స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో బంద్ విజయవంతం



గజ్వేల్‌లో బంద్ చేసిన దుకాణ సముదాయాలు

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** గజ్వేల్ బంద్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేశారని హైందవ సోదరులు పేర్కొన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టినందుకు నిరసనగా సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా హైందవ సోదరులను ముందస్తుగా సీఐ వీరప్రసాద్ అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా హైందవ సోదరులు నాయిని సందీప్, ఎల్కంటి సురేష్, రెక్సీగౌడ్, తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం రాజాసింగ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైందవు లపై చేస్తున్న దాడులను సహించేదిలేదన్నారు. రాజాసింగ్‌ను విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి
**-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**


సన్మానిస్తున్న అయ్యప్ప దేవాలయ నిర్వాహకులు

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండా లని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో నీ గానమే నా ప్రాణం(అఖండ భజన) అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి ఆధ్వ ర్యంలో మహా పడిపూజ మహా భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్‌సి.రాజమౌళిని శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బొగ్గుల సురేష్, ఎర్రం శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తున్న మున్సిపల్ ఉద్యోగి
**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**


మున్సిపల్ సా ్క్వడ్ వాహనానికి
టిఆర్ఎస్ పార్టీ జెండా కట్టుకొని తిరుగుతున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మున్సిపాలిటీలోని ఓ ఉద్యోగి టిఆర్ఎస్ కార్యకర్తలాగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) మండిపడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో మున్సిపల్ సా ్క్వడ్ వాహనానికి టిఆర్ఎస్ జెండానుకట్టి పట్టణంలో తిరగడం ఏమిటని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీపై అంత ప్రేమ ఉంటే ఉద్యోగానికి రాజీ నామా చేసి కండువా కప్పుకోవాలన్నారు. అధికారులు టిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారడం సరికాదన్నారు. మున్సిపల్ స్క్వాడ్ వాహనానికి టిఆర్ఎస్ జెండా కట్టుకుని తిరిగిన ఉద్యోగిని వెంటనే విధుల నుంచి తొల గించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

## ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**మర్కుక్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని భవానంద పూర్‌లో సోమవారం మండల ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించి ముదిరాజ్ సంఘం మండల నూతన అధ్యక్షునిగా ఎర్రవల్లి గ్రామానికి చెం దిన కుంట సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్య క్షునికి ముదిరాజ్ సంఘం ప్రజాప్రతినిధులు, నాయకులు నియామకపత్రం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల నూతన అధ్యక్షుడు కుంట సత్యం మాట్లా డుతూ రాష్ట్రంలో ముదిరాజ్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుయే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ముదిరాజ్‌లు మండలంలో సమిష్టిగా ఏకం చేయడానికి కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో రాజకీయ, వ్యాపార, విద్య వ్యవస్థలో ముదిరాజ్‌లు ఎదిగేవిధంగా మండల ముదిరాజ్‌ల సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్ గ్రామ కమిటీలను నియమించి మండలంలో ముదిరాజ్‌లు సంఘటితంగా ఉద్యమించేలా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పుట్ట నాగరాజు, నర్సింలు, అరుణనర్సింలు, పిట్టల రాజు, మండల ఉపాధ్యక్షుడు బోయిని కుమార్, ప్రధాన కార్యదర్శి గుర్రాల స్వామి, మండల కోశాధికారి అంతని అయిలయ్య, సంయుక్త కార్యదర్శి గుర్రాల మహేందర్, ప్రచార కార్యదర్శి లోకుల నర్సింలు, సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జి చింతకాయల స్వామి, గౌరవ అధ్యక్షుడు శ్రీరామ్, దశరథ, మండల మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, గజ్వేల్ నాయకులు గుంటుకు రాజు, నాచారం డైరెక్టర్ పడిగె రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


భవానందపూర్‌లో మండల నూతన అధ్యక్షునికి నియామకపత్రం అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు

# మట్టి గణపతిని పూజించడం శ్రేయస్కరం

**మంత్రి హరీష్‌రావు**


మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మట్టి గణపతి విగ్రహాలను పూజించడం శ్రేయ స్కరమని.. ప్రతి ఏటా ఉచితంగా మట్టి గణపతు లను పంపిణీచేయడం సంతోషకరమని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో మోహినిపురా, రావిచెట్టు హనుమాన్ దేవాలయంవద్ద మట్టితో తయారుచేసిన గణపతి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహా లను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి సేవలకు జాతీయస్థాయిలో గుర్తింపు ఉందన్నారు. అమర్‌నాథ్‌లో దక్షిణాది నుంచి అన్న దాన సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి అన్నారు. వరదలు, కొండ చరియలు విరగడం వంటి ప్రమాదాలు జరిగినా భయపడకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో అందరూ కలిసి ఒక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అమర్ నాథ్ యాత్ర విధులు ముగించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో సైనికుల బస్ లోయలో పడిపోయి 8 మంది చనిపోవడం బాధాకరమన్నారు. యాత్రలో రక్షణగా నిలిచిన సైనికుల కుటుంబాలకు మేము అండగా ఉంటామని అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ముందుకు రావాడం సంతోషంగా ఉంద న్నారు. చనిపోయిన సైనికుల కటుంబాలకు అన్న దాన సేవ సమితి నుంచి రూ.8 లక్షల ఆర్థిక సహా యం అందించడం జరుగుతుందని త్వరలో చెక్కు ను ఐటిబీపి డీజీకి అందజేస్తామన్నారు. గతంలో యాత్ర పర్మిట్ల కోసం హైదారాబాద్, సంగారెడ్డికి పోవాల్సి ఉండేదని.. ప్రస్తుతం ఈ సదుపాయాన్ని సిద్దిపేటకు తెచ్చుకున్నామన్నారు. త్వరలోనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసే అవకాశం సిద్దిపేటతో పాటు రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు వచ్చేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమం లో అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి నాయకుల ఉప్పల భూపతి, నేతి కైలాసం, జిల్లా శ్రీనివాస్, నందిని శ్రీనివాస్, కొర్తివాడ లక్ష్మణ్, కుమ్మరికుంట రమేష్, గ్యాదరి పరమేశ్వర్, బండ అజయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు సాయిగౌడ్, కలకుంట్ల మల్లికార్జున్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**


లక్ష్మక్కపల్లి వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్, నాయకులు

**ములుగు, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** బంగారు తెలంగాణ కల సాకారం చేయడం సిఎం కెసిఆర్‌తో తప్ప మరెవరితో సాధ్యం కాదని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు సిఎం కెసిఆర్ వెళ్తున్న సందర్భంగా సుమారు 400 ద్విచక్ర వాహనాల్లో ములుగు మండలం లక్ష్మక్క పల్లి వేదికగా భారీ కాన్వాయ్‌తో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్య క్షుడు జహంగీర్, తెరాస నాయకులు సురేష్‌గౌడ్, రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు జుబేర్‌పాషా, అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, తెరాసశ్రేణులతో కలిసి భారీ సంఖ్యలో బయల్దేరివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరెన్ని చెప్పినా తెలంగాణలో తెరాస పార్టీకే ప్రజలు పట్టం కడతారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అద్భుత పథకాలను సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపిటిసిలు బొడ్డు ప్రవీణ్, లింగ హరిబాబు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గణేష్‌గుప్త, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు ఏనుగు బాపురెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, గంగబోయిన నగేష్, చందు పాల్గొన్నారు.


పెద్దపల్లికి తరలివెళ్తున్న మర్కుక్ మండల తెరాస నేతలు

## పెద్దపల్లికి తరలివెళ్లిన టిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపల్లిలో కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవం, సభ కార్యక్రమాలకు మర్కుక్ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, వంటిమామిడి డైరెక్టర్ రాందాస్‌గౌడ్, సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, మాధవిరాజిరెడ్డి, ప్రవీణ్, స్వరూపమల్లేశం, గాయత్రిబాల్‌నర్సయ్య, నర్సింలు, నాగరాజు, అరుణనర్సింలు, ప్రసాద్, మంజులశ్రీరాములు, ప్రసన్నసుధాకర్ రెడ్డి, లక్ష్మినర్సింలు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## ఎస్‌డిఎఫ్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

**రాయపోల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** సోషల్ డెమోక్రాటిక్ ఫోరం (ఎస్.డి.ఎఫ్) రాష్ట్ర కమిటి సభ్యులుగా సిద్దిపేట జిల్లాకు చెందిన జర్నలిస్ట్ పుట్ట రాజు, సామాజిక సంఘ సేవకురాలు సుల్తానా, సామాజిక కార్యకర్త సతీష్‌లను ఎన్నుకున్నట్లు ఎస్.డి.ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ పి.శంకర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఎస్.డి.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఎస్.డి.ఎఫ్ రాష్ట్ర జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటిని ఎన్నుకున్నట్లు శంకర్ తెలిపారు. విద్య, వైద్యంను హక్కుగా అమలు చేసుకోవాలని, భూమి, ఉపాధి, నిరుద్యోగం సమస్యలపై స్పందించాలన్నారు. దళిత, గిరిజన, మహిళలు, మైనార్టీలపై, పిల్లలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలన్నారు. త్వరలో జిల్లాలో విద్యా పోరుబాట నిర్వహించనున్నామని శంకర్ తెలిపారు


ఆకునూరి మురళితో నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు


విఆర్ఎల డివిజన్ అధ్యక్షున్ని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## విఆర్ఎల గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడి అరెస్ట్

**ములుగు, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చే వారధిలా ముందుండి శ్రమించే వ్యక్తులు విఆర్ఏలు అని, అలాంటి వారు ముఖ్యమంత్రి కెసిఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్తుంటే తాము ఎం దుకు అడ్డుకుంటామని విఆర్ఎల జాక్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు నీరుడి ఆంజనేయులు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్య క్రమాల ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వెళ్తున్న నేపథ్యంలో విఆర్ఎల నిరసన దృష్ట్యా విఆర్ఎల జాక్ డివిజన్ అధ్యక్షుడు నీరుడి ఆంజనేయులును ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఆయన నివాసం వద్ద పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముందుండి కృషిచేసే మొదటి వ్యక్తులు విఆర్ఎలు అని, పథకాల అమలుకు ఏనాడూ అడ్డుకోలేదని ఆయన అన్నారు. విఆర్ఎల సంక్షేమానికి అసెంబ్లీ వేదిక గా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాము నిరసన చేపట్టామని ఆయన తెలిపారు. గతంలో 20 రోజుల నుండి శాంతియుతంగా తాము నిరస నలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా ఇలా ముందస్తు పేరిట పోలీస్ స్టేషన్‌కు తరలించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి కెసిఆర్ తమ ఆవేదనను గ్రహించి ఇచ్చిన హామీలు వెంటనే అమలుపరిచి వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## ఇబ్రాహింబాద్‌లో సిసి కెమెరాలపై అవగాహన

**నర్సాపూర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇబ్రాహింబాద్ గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటుపై సర్పంచ్ యశోద సత్యనారాయణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఎంపిపి జ్యోతి సురేశ్ నాయక్, ఎస్ఐ గంగరాజు అవగాహన కల్పించారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లయితే చోరీలు జరిగినా, గుర్తుతెలియని వ్యక్తులు వస్తే పట్టుకోవచ్చని. అంతేగాక గ్రామంలో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలను గాని గొడవలు జరిగితే వాటిపై వాస్తవాలను తెలుసుకోవచ్చని తదితర అంశాలు సిసి కెమెరా లపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగాసర్పంచ్ యశోద సత్యనారా యణ మాట్లాడుతూ..గ్రామస్తులందరు కలిసి సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈమేరకు గ్రామంలో సుమారు 50 వేల రూపాయిలను జమ చేసి సిసి కెమెరాల కొనుగోలు కోసం అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎంపిపి జ్యోతి సురేష్నాయకన,ఎస్ఐ గంగరాజు .గ్రామ సర్పంచ్ యశోద సత్యనారాయణ,వార్డు సభ్యులు శివ్వయ్య, గ్రామ పెద్దలు కొండల్‌రెడ్డి, యాదాగౌడన, రాఉగౌడన మల్లారెడ్డి తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మీకు అండగా ఉంటా : మంత్రి హరీష్‌రావు


రైల్వే లైన్ పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నిజం గడప దాటక ముందే అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది..ఇది దుబ్బాక విషయంలో అక్షరాలా నిజమైందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. దుబ్బాక నియోజక వర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకు లతో సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యా లయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి తృటిలో ఓటమి పాలు కావడంతో ఈ రోజు ఎంత కోల్పోయామో ప్రజలకు, నాయకులకు అర్థం అవు తుందన్నారు. దేశంలో అధిక రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు ఉన్నాయని తెలంగాణ తరహా అభి వృద్ధి,సంక్షేమం ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. మీకు నేను అండగా ఉంటా పోయిన దగ్గరే తిరిగి తెచ్చుకుందామని..600 ఓట్లు వస్తే గెలిచేవారమని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో 50 వేల ఓట్లతో గెల వాలన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు.

**రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి**

వచ్చే మార్చి నెల లక్ష్యంగా సిద్దిపేట రైల్వే స్టేషన్ సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర అర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అనాన్నరు. సిద్దిపేట కెసిఆర్ నగర్ శివారులో రైల్వే స్టేషన్ రాకతో ఈ చుట్టూ పక్కల ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుంద న్నారు. నర్సాపూర్ కెసిఆర్ నగర్ శివారులో సోమ వారం సాయం త్రం రైల్వే స్టేషన్‌ను నిర్మాణ పను లను క్షేత్రస్థాయిలో క్షుణాంగా పరిశీలించారు. ఈ డిసెంబరు నెలలోపు దద్దెడ నుంచి సిద్దిపేట వరకూ రైల్వే లైను పూర్తయ్యేలా లైన్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చి భూ సేకరణ పూర్తి చేయించి రైతులకు, భూ నిర్వాసితు లకు కావాల్సిన డబ్బులు చెల్లింపులు చేయడం జరి గిందన్నారు. రైల్వే శాఖ అధికారులు పనులు వేగ వంతం చేసి జిల్లా ప్రజలకు రైలు సౌకర్యం అందు బాటులోకి వచ్చేలా చూడాలన్నారు. ఆయన వెంట సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జాతీయ క్రీడల దినోత్సవం


దేవరయాంజాల్‌లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్ ఎ.ధన్‌రాజ్‌నాయక్, జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామారావు, పాల్గొన్న అధికారులు,సిబ్బంది తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, ప్రభాతవార్త**

జిల్లా పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జాతీయ క్రీడల దినోత్సవాన్ని జరుపుకున్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా లోని దేవరయాంజాల్‌లో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్ ఎ.ధన్‌రాజ్‌నాయక్, జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామారావు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. చెస్ పోటీలు విద్యార్థులకు నిర్వహించి బహుమతులను అందజేశారు. దీనిలో వారితో పాటు అధికారులు వృత్తి నైపుణ్య కేంద్రం ఇన్‌చార్జి జానకిరాములు, నాయ కులు శ్రీనివాస్‌నాయక్, మోహన్‌నాయక్,రాజేందర్‌నాయక్, పలువురు విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హిందువులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి


ఘట్‌కేసర్‌లో ప్రభుత్వదిష్టబొమ్మను దగ్ధం చేస్తున్న భజరంగ్‌దళ్ కార్యకర్తలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

ఎంఐఎం పార్టీకి తలొగ్గి హిందువులపై ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ ప్రాంత భజరంగ్‌దళ్ కన్వీనర్ శివరాములు అన్నారు. ఘట్‌కేస్‌లో సోమవారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఘట్‌కేసర్‌లో కార్యకర్తలు నిరసన ప్రదర్శన్ జరిపి అంబేద్కర్ విగ్రహం వద్ద టిఆర్ఎస్ సర్కార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా శివరాములు మాట్లాడుతూ తెలంగాణాలో హిందు వులపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కెసిఆర్ ప్రభుత్వం ఎంఐఎంతో కుట్ర పన్ని అక్రమ కేసులు నమోదు చేయించడం దారుణమన్నారు. హిం దూ దేవతలను దూషించే మునావర్‌కు హైదరాబాద్‌లో షోలు నిర్వహిం చుకునేందుకు అనుమతి ఇచ్చారని, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బ రుద్దిన్ పలుసార్లు హిందూదేవతలను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన ప్పటికి అతనిపై పిడి యాక్ట్ పెట్టలేదని, పోలీసు ఉన్నత స్థాయి అధికా రులు సాయిచైతన్య, ఆనంద్‌లు ముస్లింలకు వత్తాసు పలుకుతున్నారని వారిని విధుల నిఉంచి తొలగించాలి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విహెచ్‌పి ఉప్పల్‌భాగ్ అధ్యక్షులు పసులాది చంద్రశేఖర్, నాయకులు గాంధీ గణేశ్, అరవింద్, రాహుల్, శివ, నరేశ , శశిధర్, రోహిత్, రాజు, దీపక్, అంజి, రిషి, సచిన్, రోహిత్, వినయ్, వెంకటేశ్, ఉదయ్, విఘ్నేశ్, య శ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించని బెకరీకి జరిమానా

**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్‌లో పరిశుభ్రత పాటించకుండా నాణ్యతలేని ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయి స్తున్న బెకరీకి అధికారులు జరిమానా విధించారు. మున్సిపల్ కమీషనర్ వసంత ఆదేశాల మేరకు పర్యావరణ ఇంజనీర్ ఆర్.రాజేశ్‌తో సిబ్బంది వెళ్లి రుచి బెంగళూర్ బేకరీలో తనిఖీలు చేపట్టారు. నాణ్యత లేని ఫంగస్ ఉన్న బ్రెడ్ ప్యాకెట్లను అమ్ముతున్నారని గుర్తించారు. పరిశుభ్రత పాటించకుండా బ్రెడ్‌ని తయారీ చేస్తుండటంతో పరిశీలించి రూ.10,000లు జరిమానా వి ధించారు. హోటళ్లు, బేకరీలు వినియోగదారులకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారపదార్థాలు అందించకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

## వినాయకుని విగ్రహ ఏర్పాటుకు ధరఖాస్తులు చేసుకోవాలి

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వా హకులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని శామీర్‌పేట పోలీస్ ఇన్స్ పెక్టర్ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. ఏ గ్రామంలో, ఏ స్థలంలో వినాయ కుని విగ్రహం ఏర్పాటు చేస్తున్నారో ఆన్‌లైన్ ద్వారా తెలియజేయాలన్నారు. సమాచారం ఇస్తే లింక్‌లో ధరఖాస్తు వివరాలు పెడతామన్నారు. వాటిలో ఏమైనా సందేహాలు ఉంటే పోలీసులు సహకరిస్తారన్నారు. వినాయక చవి తి సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే చోట కాలనీవాళ్లకు, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేయరాదని అన్నారు. తక్కువ వాల్యూమ్స్‌తో మాత్రమే బాక్సులను,స్పీకర్‌లను ఉపయోగించాలన్నారు. మండపంలో మండే పదార్థాలు ఉంచరాదన్నారు. మండపం వద్ద ఇద్దరు వాలంటీర్లు ఉం డాలన్నారు. ఊరేగింపు సమయంలో డిజెలు, ఆర్కెస్ట్రాలు నిషేధించబడి నట్లు, ముందస్తు సమాచారం లేకుండా రాత్రి 10గంటలకు మంచి గణేష్ మండపాల వద్ద మరే ఇతర ప్రాంతాల్లోనూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు.

## గోధుమకుంటలో వ్యక్తి హత్య

**కీసర, ఆగస్టు 29, ప్రభాతవార్త :** కీసర మండలంలోని గోధుమకుంటలో ఓ వ్యక్తి హత్యకు గురైనట్లు పోలీసులు పేర్కొన్నారు. కీసర మండలంలోని గోదుమకుంటలోని మైత్రినగర్‌లో నివాసం ఉంటున్న రుద్రబోయిన బాల్ రాజ్‌గౌడ్(35) సోమవారం తెల్లవారు జామున 3.30గంటల సమయంలో హత్యకు గురైనట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆయనను హతమార్చినట్లు తెలిపారు. హత్యకు గురైన వ్యక్తి స్వగ్రామం సైదాపూర్, యాధాద్రి-భువనగిరి జిల్లా అని అన్నారు. ఉప్పల్‌కు చెందిన మహిళతో వచ్చి గోధుమకుంటలో ఉంటున్నట్లు వివరించారు. హత్య చేసిన వారిని ప ట్టుకోవటానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టటం జరిగిందన్నారు. మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ మార్చ్యురికి తరలిం చారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** తుర్కపల్లి గ్రామంలో జరిగిన రో డ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. సోమవారం సాయంత్రం శామీ ర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో రాజీవ్‌రహదారిన ఈ సంఘ టన జరిగింది. లారీ బైక్‌ను ఢీకొనటంతో ఒకరు మృతిచెందినట్లు సమాచారం. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల నుంచి వివరాలు తెలియాల్సి ఉంది.

## హన్మిరెడ్డికి ఘన నివాళి

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుర్రాల హన్మిరెడ్డి 2వ వర్ధంతి కార్యక్రమానికి సోమవారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడిపె మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేష్ హన్మిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, సరోజన,ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్,ఏఐఎస్ఎఫ్ నాయకులు సుజిత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నగరంలో మూడు రోజులు అనుభవాలను ప్రదర్శించనుంది**

నాగారం ఆగస్టు29,ప్రభాతవార్త : సినీ పరిశ్రమ కోసం వినూత్నమైన అనుభ వ పూర్వక ప్రయాణాన్ని ప్రారంభిస్తూ కెనాన్ ఇండియా నేడు తమ సినిమా ఎక్స్‌లెన్స్ సూట్ రెండవ అంచె ప్రయాణాన్ని తెలుగు సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ సహకారంతో హైదరాబాద్‌లో ప్రారంభించినట్లు వెల్లడించిం ది.ఈ వైవిధ్యమైన యాక్టివేషన్ పరిశ్రమలో మొట్టమొదటి సారి.ఇది కెనాన్ యొక్క విస్తృతశ్రేణి సినిమా ఇమేజింగ్ టెక్నాలజీ నుంచి ప్రదర్శిస్తోంది.దీనిలో తమ ఈఓఎస్ ఆర్ సిస్టమ్ మిర్రర్‌లెస్ కెమెరాలు మొదలు తమ సినిమా ఈఓ ఎస్ కెమెరా యొక్క మొత్తం ప్రొడక్షన్,పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఫ్లో అనుభవాలను నేరుగా సినిమాటోగ్రాఫర్లు ,డిఓపిలు,ఫిల్మ్ మేకర్లు,ప్రొడక్షన్ హౌస్‌లకు నగ రంలో ముప్పై రోజుల పాటు ప్రదర్శించనుంది.ఈ సూట్ ఇప్పుడు హైదరాబా ద్‌తో ప్రారంభించి వైభవంగా తెలుగు సిని పరిశ్రమలోకి ప్రవేశించింది.

## ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి
### ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్


మట్టి గణనాథులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కడ్తాల్,అగస్టు 29, ప్రభాతవార్త :**
వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కడ్తాల్ పట్టణంలో పాలశీతలీకరణ కేంద్రం వద్ద గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, అమనగల్, కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త ఆధ్వర్యంలో మట్టి గణనాథులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్,కడ్తాల్ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయకులు మండల ప్రజాప్రతినిదులతో కలిసి పంపిణీ చెచారు. ఎమ్మెల్యే మాట్లడుతు తోమ్మిది సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణలో బాగాంగ మట్టి గణనాథులను పంపిణీ చెస్తున్నా గంప వెంకటేష్‌గుప్తను ఎమ్మెలే జైపాల్‌యాదవ్ అబినందించారు. ఈ కార్యక్రమంలో, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య, నిట్ట నారయణ, సర్పంచులు గుర్క కృష్ణయ్య యాదవ్, హరిచంద్‌నాయక్, సులోచన సాయిలు, ఎంపీటీసీలు బోప్పుడి గోపాల్, లచ్చిరామ్‌నాయక్, మండల ఆర్యవైశుల సంఘం అధ్యక్షులు వీరేంద్రగుప్త, అర్థం వాసుదేవు, లాయక్‌అలీ, నరసింహ, ఇర్షద్, వాణిశ్రీ, శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

## రెండవసారి ఎన్నికైన మాసూమ్


అధ్యక్షుడు మాసూమ్‌ను సన్మానిస్తున్న పెద్దలు

**ఆమనగల్లు, ఆగస్టు29, ప్రభాతవార్త:**
ఆమనగల్లు జామా మసీదు కమిటీ అధ్యక్షుడిగా ఎండి మాసూమ్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. పట్టణానికి చెందిన మాసూమ్ గత రెండేళ్ళుగా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించడంతో మత పెద్దలు వచ్చే రెండేళ్ళకు కూడా అతనినే కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆదివారం నాడు మసీదు ఆవరణలో ప్రత్యేకంగా సమావేశమైన మత పెద్దలు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈమేరకు ఎండి మాసూమ్ అధ్యక్షతన పలువురు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. ఈమేరకు మాసూమ్ మాట్లాడుతూ జామా మసీదు కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మసీదు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఏ పాష, అలిబేగ్, నురోద్దీన్, బాబా, శర్ఫుద్దీన్, చోటేబేగ్, రజాక్, ఎంఏ పాషా, ఖలీం, అమీర్, అజహార్, రహుఫ్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## కొత్త బోరుమోటారును ప్రారంభించిన సర్పంచ్


ఎస్సీ కాలనీలో బోరు మోటారును బిగించి,ప్రారంభించిన సర్పంచ్

**నందిగామ ఆగస్టు29,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నందిగామలో 5,6వ వార్డులో తాగునీటి దాహార్తి తీర్చడం కోసం కొత్త బోరు మోటార్ బిగించి ఆన్ చేసి సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తమ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎర్రగారి రమేష్,శివ్వగల్ల యాదయ్య,తుప్పుడు నర్సింలు,శివ్వగల్ల జంగయ్య,జాంగారి రాములు,రాములు,ఎర్రగారి నరేష్,కొర్న గోపాల్, షంషోద్దీన్,మల్లీఖార్జున్,తదితరులు పాల్గొన్నారు.

### చికిత్సపొందుతున్న అశోక్‌ను పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్
**తలకొండపల్లి ఆగస్టు29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువనాయకుడు దరువుల అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కల్వకుర్తిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సోమవారం ఆస్పత్రికి వెళ్లి అశోక్‌ను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అశోక్‌ను పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఉప్పల సహాయం
**తలకొండపల్లి ఆగస్టు29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన జెనిగల ఈదయ్య మరణించారు.సోమవారం ఈదయ్య దినకర్మ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి భార్య మల్లమ్మకు మూడు వేల రూపాయలను అందించారు.అదే విధంగా గత 15రోజుల క్రితం మరణించిన నక్క జంగయ్య కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి అతని భార్య లింగమ్మ కూడా రూ.3వేల అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య,ఏమి రెడ్డి,రంగారెడ్డి, ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి,కడారి పర్వతాలు,కోడిగంటి నరసింహ,గోసుల మల్లయ్య,గోసుల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు పట్టణంలో**
**ఆమనగల్లు, ఆగస్టు29, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన మంగలి వాణి అనారోగ్యంతో కన్నుమూసింది. బాధిత కుటుంబాన్ని ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు అభిమాన సంఘం ప్రతినిధి నాగిళ్ళ జగన్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తలకొండపల్లి జడ్పిటిసి, ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్టు సేవలలో భాగంగా బాధిత కుటుంబానికి రూ.3వేలను నాగిళ్ళ జగన్ ద్వారా పంపగా, సోమవారం జగన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎండి అంజత్‌ఖాన్, బైకని శివ, సురేష్, గుండె చక్రవర్తి, బూరుగుపల్లి మహేశ్ తదితరులు ఉన్నారు.

## చింతపట్లలో జిల్లా విద్యాశాఖ అధికారికి సన్మానం
**యాచారం, ఆగస్టు 29 ప్రభాతవార్త**
కొంగరకలాన్‌లో నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో జిల్లా విద్యాశాఖకు కేటాయించిన కార్యాలయంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు భాధ్యతలు తీసుకుని కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా తెలంగాణ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, ఇబ్రహీంపట్నం జోనల్ సెక్రటరీ దేవదాస్‌ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జిల్లా విద్యాశాఖ అధికారిని సన్మానిస్తున్న దృశ్యం

# ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

**యాచారం పోలీసుల ఆధ్వర్యంలో**
**యాచారం, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ఈ నెల 31 నుండి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ లింగయ్య అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీలు ముందుగా స్థలాన్ని ఎంచుకోవాలని, వినాయక మండపాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాలు తెచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండప నిర్వాహకులు బలవంతంగా చందాలు సేకరించవద్దన్నారు. విగ్రహాల ఏర్పాటుకు ధరఖాస్తులు చేసి పోలీస్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. మండపాలను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అఖండ దీపం చుట్టూ తగిన రక్షణ కవచాన్ని ఉంచాలన్నారు. వివాదాస్పదమైన పాటలు, ప్రసంగాలు చేయవద్దన్నారు. శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలన్నారు. ఇబ్బందులు తలెత్తితే పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువజన సంఘాల నాయకులు, విగ్రహ ప్రతిష్ట సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు పోలీసుల ఆధ్వర ంలో**
**కొందుర్గు, ఆగస్టు 29, (ప్రభాతవార్త) :** వినాయక ఉత్సహాలను భక్తిశ్రద్దలతో శాంతియుతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు మండల ప్రజలను కోరారు. సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి పండగు నుంచి నిమజ్జనం వరకు మండపాల వద్ద కమిటీ సబ్యులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే ఎలాంటి గొడవలు చేసుకోకుండా భక్తి శ్రద్దలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. మండలపాలకు విద్యుత్ కనెటన్‌తో పాటు పోలీస్ అనుమతి పొందాలని సూచించారు. అదేవిధంగా వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ మాట్లాడుతూ... ఉత్సహాలు సంస్కృతిక సంప్రదాయ పద్దతిలో జరుపుకోని, శాంతియుతంగా జరిగేటట్లు నిర్వహకులు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రెడ్డి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోరిగ నరేందర్, సీనియర్ జర్నలిస్టు కృష్ణయ్యగౌడ్, బైరంపల్లి సర్పంచి ఆంజేయులు, టీఆర్ఎస్ నాయకులు సయ్యద్ సాధిక్ లతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**చౌదరిగూడెం ఆవరణలో :**
చౌదరిగూడెం ఆవరణలో ఎస్సై సక్రూం అధ్వర్యంలో శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రూరల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ... గణేష్ ఉత్సహాలను అన్ని మతాల వారు సోదర భావంతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండపాల వద్ద నిర్వహకులు కాపాల ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ భవనం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని జేసీబీ సహాయంతో చదును చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సక్రూం, సర్పంచులు స్వామి, గోపాల్, ప్రేమ్‌కుమార్, బాబురావు, యాదయ్య, వివిధ పార్టీల నాయకులు సయ్యద్ హాఫీజ్, బోయ రామచంద్రయ్య, జెబ్బార్, వెంకన్న, ఇద్రీస్, మోహన్‌లాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో**
**చేవెళ్ళ, ఆగస్టు 29, ప్రభాతవార్త :** చేవెళ్ల మండలంలో గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతవరణంలో జరుపుకోవాలని, నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను ఏర్పాటుకు అనుమతిని తప్పని సరిగా తీసుకోవాలని, అన్‌లైన్‌లో పోలీసుల అనుబతి తీసుకోవాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ విగ్రహల ఏర్పాటు చేసిన మండలపాల వద్ద పోలీసుల నిఘా ఉంటుందన్నారు. పోలీసులకు నిర్వహకులు సహయ సహకారాలు అందించాలన్నారు. మండపాల వద్ద మద్యం, పేకాట ఆటడం నేరమని, ఏలాంటి నేరాలకు పాల్పడిన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మండపాల వద్ద అన్ని వర్గాల ప్రజలకు పూజలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయలన్నారు. ప్రజలందరు కలిసి మెలిసి పండగను జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ గురువయ్య, ఎస్ఐలు హయూమ్, ప్రదీప్, రెవెన్యూ ఇన్స్‌పేక్టర్ రాజేష్ వినాయక ఉత్సవ కమిటి సభ్యులు పాల్గోన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐ లింగయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు


చేవెళ్ల కెజిఆర్ గార్డెన్‌లో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు

# కళ్యాణలక్ష్మి ఆడబిడ్డకు అండ : ఎమ్మెల్యే యాదయ్య



**మొయినాబాద్ ఆగస్టు29, ప్రభాతవార్త :**
కళ్యాణ లక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు అండగా నిలిచిందన్నారు. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, సోమవారం మొయినాబాద్ మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేదల పక్షపాతి అన్నారు. దేశంలో ఎక్కడలేని పథకాలు ముఖ్య మంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టారని, రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాధి ముభారక్, ముఖ్యమంత్రి సహయ నిధి నుండి ఎమర్జెన్సిలో ఆసుపత్రిలో చేరినవారికి ఆర్థికంగా సహయం, లాంటి పథకాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు, ముఖ్య మంత్రి ఈ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒక్క పెద్ద అన్నలా, కోలువుదీరినట్లు ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు, రోబోయే రోజుల్లో ఇంకా అద్భుతమైన పథకాలతో ముఖ్య మంత్రి ప్రతి పేదవాడికి అండగా ఉంటారని తెలిపారు, అనంతరం చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా 26 మంది కాగ అందులో కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్, ముఖ్యమంత్రి సహయనిధి నుండి 10 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేసారు, సుమాగా 36.5 లక్షల చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, డిప్యూటి తహశిల్దార్ వినేయ్ సాగర్, ఆర్ఐలు, ఎంపీడివో సంధ్య, టీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, తధితరులు పాల్గోన్నారు.

## విఆర్ఏలకు పేస్కేలు, ప్రమోషన్లు ఇవ్వాలంటూ డిమాండ్
### -36రోజులకు చేరిన విఆర్ఏల సమ్మె
### -ప్రభుత్వం స్పందించాలంటూ ఆందోళన


శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొన్న విఆర్ఏల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**
విఆర్ఏలకు వెంటనే పేస్కేలు ఇవ్వాలని, అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇవ్వాలని విఆర్ఏలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు. సోమవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏల సమ్మె నిరసన,ఆందోళన కార్యక్రమం కొనసాగింది. విఆర్ఏల సమ్మె 36రోజులకు చేరినా ప్రభుత్వం స్పందించకపోవటం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని విఆర్ఏలు పేర్కొన్నారు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, 55ఏళ్లు పైబడిన వారికి విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చనిపోయిన విఆర్ఏల వారసులకు కారుణ్య నియామకలాలు చేపట్టాలని కోరుతున్నామని విఆర్ఏలు పేర్కొన్నారు. విఆర్ఏలను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు.

## జీఎంఎస్‌జి ట్రస్ట్ ద్వారా పలు అభివృద్ధి పనులు


వినాయక మండపం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
జీఎంఎస్‌జి ట్రస్ట్ ద్వారా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ట్రస్టు చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పెదవీడు తండాలో వినాయక మండప నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వినాయక మండపం నిర్మాణానికి సీఎం పేషీ నుంచి ట్రస్టు ద్వారా రూ.80000 ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సి.హెచ్.సుదర్శన్‌రెడ్డి, విఠల్‌గౌడ్, నారం రెడ్డి, వార్డు సభ్యులు కిషన్‌నాయక్, రాజునాయక్, పాండునాయక్, దశరత్ నాయక్, లక్ష్మణ్‌నాయక్, వెంకటయ్యనాయక్, రవినాయక్, తండావాసులు తదితరులు ఉన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటిన కార్మికులు
**బషీరాబాద్,ఆగష్టు 29,ప్రభాతవార్త:** మైల్వార్ గ్రామం నుండి నీళ్ళపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మైల్వార్ కార్యదర్శి నర్సింహ గౌడ్,ఖలీల్ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా 1500మొక్కలనునాటుతున్నట్లు పేర్కొన్నారు.దీనిలో భగంగా సోమవారం నాడు 100 మొక్కలు నాటినట్లు తెలిపారు.కూలీలు రాకపోవడంతోమిగిలిన మొక్కలు రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిలు,బాబర్,కూలీలు ఉన్నారు.

## నావంద్గి చెరువుకు గండి
**బషీరాబాద్,ఆగష్టు 29,ప్రభాతవార్త:** అధిక వర్షాలకు చెరువులో భారీగా నీరు చేరడంతో బషీరాబాద్ మండల పరిధిలోని నావంద్గి చెరువుకు గండి పడింది.ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు.ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు సోమవారం మధ్యాహ్నం బషీరాబాద్ రెవెన్యూ డిటి వీరేష్ బాబు,ఆర్ఐ రాకేష్‌తో కలిసి నావంద్గి చెరువును పరిశీలించారు.గండిపడ్డ చోట ఇసుక బస్తాలు పోసి తాత్కాలిక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.

## టిఎస్ రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మహేశ్
### -మండల అధ్యక్షుడిగా గోవర్ధన్‌గౌడ్ ఎన్నిక
**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రియల్టర్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా టి.మహేశ్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షులుగా వేముల గోవర్ధన్‌గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని శ్రీవాసవీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం టిఎస్ రియల్టర్స్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నర్సయ్యలు హాజరై రియల్టర్ల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశకం చేశారు. ఈసందర్భంగా సభ్యులతో చర్చించి అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కార్యవర్గాన్ని, ఘట్‌కేసర్ మండల కమిటీలను ఎంపిక చేశారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా ఘట్‌కేసర్‌కు చెందిన టి.మహేశ్, ఉపాధ్యక్షులుగా వి.భాస్కర్‌రెడ్డి, గుడంపల్లి నరసింహా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుదర్శన్‌రెడ్డి, కోశాధికారిగా కీసర మండలానికి చెందిన బోద రత్నాకర్, గౌరవ సలహాదారుగా లక్ష్మణ్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్య వర్గం జిల్లాలోని అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి నూతన కార్యవర్గాలను ఎంపిక చేయాలని రాష్ట్ర నాయకులు సూచించారు. ఘట్‌కేసర్ మండల కమిటీ అధ్యక్షులు ఘణాపూర్‌కు చెందిన వేముల గోవర్ధన్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మన్నె నందు, ప్రధానకార్యదర్శిగా మధుకుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కందాడి బుచ్చిరెడ్డి, కుక్కునూరి రాజశేఖర్, జొరిగల భాస్కర్, సహాయ కార్యదర్శులుగా దంతాల అనిల్‌కుమార్, యజ్ఞదత్త, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిద్దం రాజు, పోలగోని సహదేవ్, లంబ శ్రీనివాస్, కోశాధికారిగా చింతల భాస్కర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సార మురళీ, గౌరవ సలహాదారుగా మామిళ్ల మల్లేశ్‌యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అంతకు ముందు కొండాపూర్‌కు చెందిన పాటి సురేందర్‌రెడ్డిని రాష్ట్ర సహాయ క్యార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా జిల్లా, మండల నూతన కార్యవర్గాలను రియల్టర్ల అసోసియేషన్ నాయకులు, సభ్యులు శాలువా, పూలదండలతో సన్మానించి అభినందించారు. రియల్టర్ల సమస్యలు, ప్రభుత్వ విధానాలు, సబ్‌రిజిస్ట్రార్ల అవినీతిఆపై సమిష్టిగా పోరాటం చేయాలని నిర్ణయించారు.


తెలంగాణ రాష్ట్ర రియల్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన గోవర్ధన్‌గౌడ్‌తో పాటు కార్యవర్గం

## గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్ సంతోష


గ్రామసభ కార్య క్రమ దృశ్యం

**యాచారం, ఆగస్టు 29 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ కంబాలపల్లి సంతోషా రమేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంతోషా రమేష్ మాట్లాడుతూ గ్రామ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామసభలో పారిశుద్య కార్యక్రమాలపై చర్చ నిర్వహించారు. డ్రైనేజి కాలువలు, మోరీలు శుభ్రంగా ఉండటం పట్ల అభినందనలు తెలిపారు. అదే విధంగా ప్రతి వార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని, తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 6వ వార్డులో సిసి రోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరగా నిధులు మంజూరు కాగానే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మమతారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ మాణిక్యం, ఆశా వర్కర్ ముక్తాభాయి, వార్డు సభ్యులు కంబాలపల్లి పుల్లమ్మ, కొండ్రెడ్డి భారతమ్మ, కంబాలపల్లి కృష్ణ, తలారి పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం


విద్యార్థినిలకు బస్‌పాస్‌లు అందజేస్తున్న దృశ్యం

**యాచారం, ఆగస్టు 29 ప్రభాతవార్త**
బిఎన్ఆర్ ట్రస్టు పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఆర్టీసి డిపో మేనేజర్ రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1000 మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందించడంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు నందివనపర్తి గ్రామానికి చెందిన బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్న ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు. విద్యార్థులకు బస్‌పాస్‌లు అందించడమే కాకుండా విద్యార్థులకు సమయానికి బస్సులు నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాళ్ల జంగయ్య, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, ఆర్టీసి అధికారులు సౌజన్యరేఖ, ఎడిసి సదానందం, మల్లేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుల అనుసంధానం
**బషీరాబాద్,ఆగష్టు 29,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో కలిపి 36వేల ఓటరు కార్డులు ఉన్నాయని వీటన్నింటినీ ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నామని బషీరాబాద్ డిటి వీరేష్ బాబు సోమవారం తెలిపారు.కాగా ఇప్పటి వరకు 9వేల కార్డులకు ఆధార్‌తో అనుసంధానం చేయగా 27వేల ఓటరు కార్డులు ప్రక్రియలో ఉందన్నారు.

### PUBLIC NOTICE
The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Dilsukhnagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **SMT. MUCHARLA MAMATHA, W/o. MUCHARLA DAVID,** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the piece and parcel of the Open land bearing Plot No.18 North Part, admeasuring 84 yards or equivalent to 70.23 Sq.mtrs, in Survey Nos. 295, 299, 427 & 428, Situated at Yacharam Village, Yacharam Mandal, Ranga Reddy District, under Yacharam Grampan chayath and Bounded as follows:-North: 20-0'Wide Road, South: Plot No.18 South Part, East: 18-0' Wide Road, West: Plot No.33, towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**

### PUBLIC NOTICE
The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayath nagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT.CHETHALLA SUVARNA W/O. SRI CHETALLA SRINIVAS** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**
All that the piece and parcel of House No.5-18 (Assessment No. 518), admeasuring an area 177 Square Yards or equivalent to 147-99 Square Meters having plinth area 801 Square Feet with RCC situated at Japala Village, Manchal Mandal, Ranga Reddy District under Japala Grampanchayat and bounded as follows: North : Neighbour's Land. South : Road. East : House of N.Buchamma. West : House of Ch.Jalander. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally, Hyderabad500044
Email:Nagasri valli@yahoo.co.in
Mobile: **9395375845**

### PUBLIC NOTICE
The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Dilsukhnagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Mohammed Jahangir, S/o. Mohd Pakir Jani,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. **All that the Piece and Parcel of Open Plot No.90 North Part, admeasuring 100 Sq.yards or equivalent to 83.61 Sq.mtrs, in Survey No.291 and 291/E, (Phase-II, Situated at Seetharampet H/o. Khalsa Ibrahim patan Village, Ibrahimpatan Mandal, Ranga Reddy District, under Ibrahimpatnam Munici pality and Bounded as follows:-** NORTH: Plot No.91. SOUTH : Plot No.90 South Part. EAST : 30' Wide Road. WEST : Plot No.89. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
**Cell: 9948104019**

### PUBLIC NOTICE
The General public hereby informed that **Sri. DHATHRIKA PRABHAKAR S/o. Late. Sri. RANGAIAH** aged about 67 years, Occ: Senior Cititzen, R/o. H. No. 10-127, Vanjar Basthi, Medchal Vilage and Mandal, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Maredpally Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. DHATHRIKA PRABHAKAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**
All that the South side Open Place of Collapsed House Bearing No. 10-127/Part, admeasuring 70.40 Sq. yds., or 58.85 Sq. mts., Situated in Gramakantam of Medchal Village, and Municipality, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by:NORTH : Part of Open Place House Bearing No. 10-127/Part Being allotted to Second Part i.e., Sri. D. Krishna Murahari & Laxmaiah, SOUTH : GP Road & Part of H. No. 10-126, EAST : Part of H. No. 1-126 of D. Narahari WEST : Property belongs to legal heirs of Dhatrika Mallaiah.

**Sd/- (P.Srinivasa Rao)**
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. **Cell:9346666438.**

## క్షేత్రస్థాయిలో కంది,పత్తి పంటల పరిశీలన

-మండల వ్యవసాయ అధికారి పద్మావతి



పంటలను పరిశీలిస్తున్న ఏఓ పద్మావతి

**బొంరాస్‌పేట్,ఆగస్టు29,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి లగచర్ల గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పత్తి,కంది,వరి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేయడం జరిగిందన్నారు.పత్తి పంట పెరుగుదల లేకపోవడం గుర్తించి 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా,డిఏపి 10గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు. వీటితో పాటు యూరియా 25కిలోలు,పోటాష్ 10కేజీలు మొక్కల మొదళ్ళ దగ్గర వేయాలని సూచించారు.బ్యాక్టీరియా,ఆకుపచ్చ తెగులు నివారించడం కోసం ఆక్సీక్లోరైడ్3గ్రాములు లేదా 1గ్రాము లీటర్ నీటికి కలిపి పంటలకు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం

-18వ వార్డులో సిసి రోడ్డు పనులకు భూమిపూజ : కౌన్సిలర్



**నాగారం ఆగస్టు29,ప్రభాతవార్త :**
పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు వెళుతున్నామని నాగారం చైర్మన్,వైస్ చైర్మన్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 18వ.వార్డు ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనుల నిమిత్తం మున్సిపల్ నిధుల నుండి సుమారు పది లక్షల రూపాయలను కేటాయించారు.సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పంగ హరిబాబుతో నాయకులు కలిసి సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ...రోడ్డు కొరకు ఎన్నో రోజులు ప్రయాసపడిన తర్వాత కాలనీకి సిసి రోడ్డు పనులకు మోక్షం కలిగిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మిగత రోడ్డుకు మోక్షం ఎప్పుడో మరి ..కానీ ఎస్‌సి కాలనీ మురికి నాలా నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రోడ్డు పనులకు తగిన నిధులను కేటాయించి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తే చాలా బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

-మండల విఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు రమేష్



నిరవధిక సమ్మెలో పాల్గొన్న విఆర్‌ఏలు

**పెద్దేముల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
విఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు రమేష్ డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 36వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన విఆర్‌ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా విఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. విఆర్‌ఏల పేస్కేలు విధానాన్ని అమలు చేసి విఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్‌ఏల సంఘం ఉపాధ్యాక్షుడు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్ జనార్ధన్, విఆర్‌ఏలు సమీర్, నరేష్, శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో ఎలివేటరు ఏర్పాటు చేయాలి

**తాండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: :**
తాండూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఎలివేటర్‌ను ఏర్పాటు చేయాలి సామాజిక వేత్త రాజ్‌గోపాల్ సార్డా అన్నారు. సోమవారం ఓ ప్రకటనలో గతంలో 2018లో తాండూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం ఎలివేటరు ఏర్పాటు చేయాలని సిటిజన్ వేల్ఫేర్ సొసైటీ ద్వార సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ముఖ్య రవాణ అధికారి, రైల్ నిలయము సికింద్రాబాద్, తాండూరు స్టేషన్ మేనేజర్‌లకు రెండు సార్లు వినతిపత్రం అంజేయడం జరిగిందని తెలిపారు.వృద్దులు, వికలాంగులు తదితరులు పుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఎలివేటర్‌ను ఏర్పాటు చేయాలని రాజ్‌గోపాల్ సార్డా కోరారు.

## యువతకు క్రీడా పరికరాల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
మండలంలోని అంకుశాపూర్ గ్రామ యువతకు వైయస్ రెడ్డి ట్రస్ట్ తరపున ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి సోమవారం క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. ఎంపీపీ నివాసంలో యువతకు వాలీబాల్ క్రీడా పరికరాలు పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల మక్కువ చూపాలని అన్నారు. గేలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో రాణించేందుకు యువత సాధన చేయాలని అన్నారు. క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు బీజేపీ నాయకులు మెడబోయిన రాజు ముదిరాజ్, పిట్టల రాజు ముదిరాజ్, శంకర్, ఎం. గణేశ్, సోమని ఉపేందర్, చిలక గణేశ్ పాల్గొన్నారు.



అవుశాపూర్‌లో యువతకు క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

# నన్ను బజారు కీడ్చొద్దు

## -భక్త జనులకు విఘ్నేశ్వరుని విజ్ఞప్తి

**నందిగామ ఆగస్టు29,ప్రభాతవార్త :**
ప్రతి ఏడాది భాద్రపద మాసం,శుక్ల పక్ష చవితికి నేను భూలోకం వస్తాను,భక్తులు భక్తి శ్రద్ధలతో దూపదీప నైవేద్యాలతో విఘ్నరాజా మా విఘ్నాలను తొలగించమంటూ నా కృపా కటాక్షం కోసం ప్రతి వీధిలో నాకు చక్కని మండపాలు నిర్మించి,శోభాయమానంగా అలంకరణల మధ్య నన్ను కొలువుదీరుస్తారు.నిత్యకళ్యాణం పచ్చతోరణంగా పదకొండు రోజుల పాటు నాకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని రకాల వసతులు అమర్చి లక్షలాది మంది భక్తులు నన్ను కొలుస్తారు.కాని మీరు నాకు పూజలు చేయడానికి,నా కటాక్షాన్ని పొందటానికి మీలాంటి వారే మరికొందరూ భక్తులను ఇబ్బందులపాలు చేస్తే చూస్తూ నేను ఎలా భరించగలను, బలవంతంగా అందరి వద్ద ముక్కు పిండి చందాలు చేస్తారు.వాహనాలను ఆపికూడ ఖచ్చితంగా చందాలు ఇవ్వమంటారు.ఇవ్వకపోతే బెదిరిస్తారు.భయపెడతారు.దూషిస్తారు. ఇలా చేయడం సమంజసమా? మీ బాధలు నాతో చెప్పుకుంటారు.మరి నన్ను బాధ పెడితే నేనెవరితో చెప్పుకోవాలి నా కృప కొరకు మీరు నిర్మించే మండపాలు దుర్వాసనతో కూడుకున్న మురుగు కాల్వల పక్కన,చెత్త కుండీల పక్కన, అపరిశుభ్రమైన స్థలాలో నిర్మిస్తారు.నాకు పూజలు చెయడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు.అందులో వయస్సు మల్లినవారు,పిల్లలు,పసి పాపలు,అందరూ ఉంటారు. ఇప్పటికే కరోనా మహమ్మారి భారిన పడి అవస్థలు పడ్డాం. అపరిశుభ్రమైన ప్రదేశాల్లో నన్ను నిలబెడితే దోమల వల్లగాని, ఈగల వల్ల గాని ఆరోగ్య ఇబ్బందులు కలిగితే భక్తుల శ్రేయస్సు కోరే భగవంతుడిగా నేను ఎలా తట్టుకోగలను,మరోక విషయం మరిచిపోయాను.నా మండపాలను పుర వీధులలో ప్రజలు ఎల్లపుడు తిరిగే దారులకు అడ్డంగా నిర్మిస్తుంటారు.దీని వల్ల ఆదారి దిగ్బంధం కాబడుతుంది.దీనితో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతారు.ఇన్ని విఘ్నామైన పనులు మీరు చేస్తూ విఘ్నాలను తోలగించమనడంలో విధేయత ఉందా? చెప్పండి.అన్ని వీధులను దిగ్బంధం చేసి వాహన చోధకులు కాలనీలలో అటూ ఇటూ తిరుగుతూ ఎటూ తోచక ఎరక్కపోయి వచ్చాము-ఇరుకు పోయాము అంటూ వారి వాహనాలలో ఉన్న పెట్రోల్,డిజిల్,(ఇంధనాన్ని) ఖాళీ చెసుకుంటున్నారు.అసలే మన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు డిజిల్,పెట్రోల్ ధరలను పెంచి సమస్యలు సృష్టిస్తుంటే మన నుంచి కూడా వారు కష్టాలు పడితే భావ్యమా? ఒకసారి ఆలోచించండి నా భక్తులారా..ప్రజా సంక్షేమే దేవుళ్ల ధ్యేయం అలా మా ధ్యేయం దెబ్బతినకుండా ప్రజలకు సమస్యలు కలుగకుండా నన్ను పూజించి తరించాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.కరోనా థర్డ్ వేవ్‌లో కేసులు అధికమవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించడమే కాకుండా కొవిడ్ నిబంధనలను పాటిస్తూ నన్ను ఆనందోత్సవాలతో గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయండి



**ఇట్లు మీ...విఘ్నేశ్వరుడు**

## తెలంగాణ పథకాలు చూసి పక్క రాష్ట్రాలకు అసూయ

-అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి భరోసా

**యాలాల ఆగష్టు 29,ప్రభాతవార్త :**
రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు పక్క రాష్ట్రాల ప్రజాప్రతినిధులు,నాయకులు,ప్రజలు అసూయ పడుతున్నారని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.మన రాష్ట్రంలో అమలవుతున్న అభివృది సంక్షేమ పథకాలు రోల్డ్ మోడల్‌గా నిలుస్తున్నాయని తెలిపారు.కెసిఆర్ పాలనలో నిరుపేదలు,రైతులు,మహిళలు,వృద్దులు,వికళాంగులు,వితంతువులు సంతోషంగా బతుకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సోమవారం యాలాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆసర పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది.మండలానికి మంజూరైన 971 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్‌లు అందజేశారు.57 ఏళ్ల వయస్సు వారికి వృద్దాప్య పింఛన్‌లు అందజేయడంతో లబ్దిదారుల కళ్లల్లో ఆనందాలు వెల్లువిరిసాయి.ఈ సందర్భంగ ముఖ్య అథితి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సిఎం కెసిఆర్ బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశ పెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమ కోసం రైతు భీమా,రైతు బంధు,పంట రుణాల మాఫీ పథకాలతో ఆదుకున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతోందన్నారు.కళ్యాణ లక్ష్మీ,షాధీ ముబారక్ పథకాలతో ఆడ పిల్లల పెళ్లిల్లకు భరోసా కల్పించారని ఎమ్మెల్యే కొనియాడారు.మహిళా సాధికారతలో సిఎం కెసిఆర్ చేస్తున్న కృషిఅమోఘమని ఆయన కొనియాడారు.నిరుద్యోగులను ఆదుకునేందుకు ఒక లక్ష ఉద్యోగాల నోటిఫికేషన్ వేయడం ఓచరిత్ర అన్నారు.ఓ వైపు అభివృద్ధి పథకాలతో గ్రామాలను,పట్టణాల రూపు రేఖలు మారుస్తూ,మరో వైపు వ్యక్తిగతంగాఆదుకునేందుకు వివిధ పథకాలను ప్రవేశపెడుతూ ముందుకు సాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు.రానున్న రెండేళ్లలో తాండూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రూపు రేఖలు మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రతిపక్ష బిజెపి,కాంగ్రేస్ పార్టీల నాయకులు తెలంగాణ ప్రభుత్వంపై లేని పోని చిల్లర ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు.ప్రజలకు ఎం ఒరగబెట్టారని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతాయో వారి విచక్షణకే వదిలేయాలన్నారు.సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి దేశానికి ఆదర్శంగా ఉందన్నారు.మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చిన అపర భగీరథులు సిఎం కెసిఆర్ అని ఆయన కొనియాడారు.మిషన్ కాకతీయతో సాగునీటి కల్పనకు చేయూత ఇచ్చారన్నారు.ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్‌లు అందిస్తామని భరోసా ఇచ్చారు.అర్హులకు పింఛన్‌లు రాలేదని ఆందోళన చెందవద్దని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కృషితో యాలాల మండలాన్ని అని రంగాల్లో ముందుకు తీసుకెళ్లానని బాలేశ్వర్ తెలిపారు.అంతకు ముందు మండలంలో ఎస్టీ కార్పోరేషన్ కింద మంజూరైన సబ్సిడీ రుణాలను ఎమ్మెల్యేతో కలిసి బాలేశ్వర్‌గుప్తా పంపిణీ చేశారు.దాంతో పాటు కళ్యాణ లక్ష్మీ,షాధీముబారక్ చెక్కులను పంపినీ చేయడం జరిగింది.ఆసరా పించన్‌ల పంపిణీ కార్యక్రమంతో యాలాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వర్థ్యా విఠల్ నాయక్,వైస్ ఎంపిపి రమేష్, జడ్పీటిసి సభ్యురాలు సిద్రాల సంధ్యారాణీ,కో అప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్‌బాబా,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు,తహశీల్దార్ గోవిందమ్మ,ఎంపిడిఒ పుష్పలీల,మండలంలోని ఆసరా, కళ్యాణలక్ష్మీ, షాధీము బారక్, ఎస్టీకార్పోరేషన్ లబ్దిదారులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లాలు ముదిరాజ్, రఘు, శేఖర్‌రెడ్డి,ప్రజలు,అధికారలు తదితరులు పాల్గొన్నారు.



ఆసరా పింఛన్‌ల చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుశీల్‌కుమార్ గౌడ్



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాద్యతలు స్వీకరిస్తున్న సుశీల్‌కుమార్ గౌడ్

**వికారాబాద్, ఆగష్టు 29, ప్రభాతవార్త ః**
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎస్.సుశీల్‌కుమార్(రాజు)గౌడ్ సోమవారం బాద్యతలు స్వీకరించారు. గతంలో చైర్మన్‌గా నామినేట్ చేయబడిన మురళికృష్ణ గౌడ్ పదవీ కాలం ముగియడంతో టీఆర్‌ఎస్ ప్రభుత్వం సుశీల్‌కుమార్‌గౌడ్‌ను చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా సుశీల్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గ్రంథాలయాలను పోటీ పరీక్షల అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. గ్రంథాలయాలకు సంబంధించి ఏదైన సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి కట్టబెట్టిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, కార్యదర్శి సురేశ్‌బాబు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన మోర పోచమ్మ అంత్యక్రియల కొరకు కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, డి. ఆంజనేయులు, జువ్వ స్వామి, గ్రామ నాయకులు మాటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలు



క్రీడాదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలిక కేంద్రంలో మార్షల్ ఆర్ట్స్, కుంపు, కరాటే మాస్టర్ హాజీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం చిన్నారుల మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు ప్రతిభను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... క్రీడాకారులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చిన్నపిల్లలు ఆటలు ఆడడం వల్ల ఇతరుల స్నేహితుల వల్ల ఆనందోత్సహంతో జ్ఞాపకశక్తి పెరుగుదలకు తోడ్పాడుతుందన్నారు. అదేవిధంగా చిన్నతనం నుండే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసంతో వివిధ రోగాల బారినపడకుండా యాక్టివ్‌గా ఉండటానికి సాధ్యపడుతుందన్నారు. కావున ప్రతి తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు కావాల్సిన వసతులను కల్పించి అన్ని రంగాల్లో ఎదిగేలా పిల్లలకు సహకరించాలన్నారు.

## లైబ్రరీ భవన నిర్మాణ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీఖాన్ బాబర్
- మున్సిపల్ నుంచి విద్యుత్, నీటి వాడకంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

**షాద్‌నగర్, ఆగస్టు 29, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పట్టణంలో నూతన లైబ్రరీ భవన నిర్మాణం కోసం సంబంధిత కాంట్రాక్టర్ అక్రమంగా మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన విద్యుత్, నీటి వాడకాన్ని చేపట్టారని అతనిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ జయంత్‌కుమార్ రెడ్డిని కలిసి కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న బాబర్‌ఖాన్.

నూతన లైబ్రరీ నిర్మాణం కోసం కాంట్రాక్ట్ చేపట్టిన వ్యక్తి మున్సిపల్ కార్యాలయం నుంచి విద్యుత్ వాడకాన్ని చేపట్టారని అదేవిధంగా నీటి వాడకం కూడా అక్రమంగా చేపట్టారని ఫిర్యాదు చేశారు. నూతన భవనం నిర్మాణం చేపడితే చట్టరీత్యా విద్యుత్ శాఖ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని అయితే కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం అక్రమంగా ఉన్సిపల్ వనరులను వాడుకున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై మున్సిపల్ శాఖతో పాటు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ స్వలాభం కోసం అధికారులు నిబంధనలు పక్కన పెట్టారని బాబర్ ఖాన్ ఆరోపించారు. కాంట్రాక్టర్ ప్రయోజనాల కోసం పాటుపడటం సరికాదన్నారు. మొత్తం భవన నిర్మాణం పూర్తి అయిందని విద్యుత్, నీరు ఎలా వాడుకుంటారని..? ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌తో కరెంటు బిల్లులు, నీటి వాడకం బిల్లులు కట్టించాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు స్వీకరించిన జయంత్‌కుమార్ రెడ్డి దీనిపై విచారణ చేస్తామని తెలిపారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళ్లు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**కొడంగల్ రూరల్, ఆగస్టు,29 (ప్రభాతవార్త)ః** తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పాఠశాల విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం స్థానిక నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగురామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలు, చరిత్రను పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఉపన్యాసం, తెలుగు పద్యాలు, గేయాలు తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అదే విధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలతో నివాళలర్పించి క్రీడల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు నర్సింలు, రమాదేవి, రాజు, షాజియా, ఫర్హాన, నాగేంద్రమ్మ, శకుంతల, మీరాజ్, గీత, ఆబీద, సంతోషి, సంతోష, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బోడకొండ తీజ్ ఉత్సవాల్లో యాచారం కాంగ్రెస్ నాయకులు

**యాచారం, ఆగస్టు 29 ప్రభాతవార్త**
మంచాల్ మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో సోమవారం గిరిజనులు తీజ్ ఉత్సవాలను ఘనంగా సంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో నిర్వహించుకున్నారు. ఈ ఉత్సవాల్లో వైస్ ఎంపిపి కంటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి అరవింద్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు నరసింహ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముత్యాల వెంకటరెడ్డి, పాడకంటి శేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న వైస్ ఎంపిపి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

## బాలికల విద్యాభివృద్ధికి వేతనాన్ని జమ చేస్తా

-కేశవరం ఎంపిటిసి హన్మంతరెడ్డి



ఎంపిటిసిగా తన గౌరవ వేతనాన్ని బాలికల విద్యాభివృద్ధికి జమచేస్తానని ప్రకటించిన మూడుచింతపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోనె హన్మంతరెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ఎంపిటిసి గౌరవ వేతనాన్ని ఇక విరాళంగ బాలికల విద్యాభివృద్ధికి జమ చేస్తానని మూడుచింతలపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు (కేశవరం,నాగిశెట్టిపల్లి,అద్రాస్‌పల్లి) గ్రామాల ఎంపిటిసి సభ్యుడు గోనె హన్మంతరెడ్డి ప్రకటించారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలో ఆయన మాట్లాడుతూ ఎంపిటిసిగా ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తి అయినట్లు, ప్రభుత్వం నుంచి నిధులు అందక ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నానని ప్రభుత్వం నుంచి నిధులు అందక భాదకరంగ ఉందన్నారు. ప్రజలు తనను ఎంతో నమ్మకంతో మెజార్టీతో గ్రామాల నుంచి ఎంపిటిసిగా ఎన్నుకున్నారని అన్నారు. అయితే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిధులు అందక ప్రజాప్రతినిధులుగా ఎంపిటిసిలుగా ప్రజలకు ఏమి చేయలేకపోతున్నామన్నారు. అయితే ఎంపిటిసి పదవికి రాజీనామా చేయాలన్న ఆలోచన వచ్చిందని అయితే ప్రజలు ఐదేళ్ల కొరకు ఎంపిటిసిగా ఎన్నుకున్నారని, మళ్లీ ఎన్నిక వస్తే ప్రజాధనం వృదా అవుతుందని ఆలోచించి ఎంపిటిసిలకు ప్రభుత్వం అందిస్తున్న గౌరవవేతనం 6,500రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ ఎలాంటి సేవ చేయలేని ఎంపిటిసిగా వేతనం తీసుకోవటం సరికాదని భావించి 6,500రూపాయలను ప్రతి నెల ఒకరి చొప్పున గ్రామీణ ప్రాంతాల్లో వివక్షకు గురవుతున్న బాలికల విద్యాభివృద్ధికి, అసమానతలను తగ్గించాలనే ఉద్దేశ్యంతో పోస్ట్ ఆఫీస్‌లో ప్రధానమంత్రి సుకన్న సమృద్ధి యోజన పథకంలో జమ చేయాలని నిర్ణయించినట్లు హన్మంతరెడ్డి తెలిపారు. ఈ చిన్న మొత్తం అమ్మాయి ఐదు సంవత్సరాలు మొదలుకొని 18సంవత్సరాలు వచ్చేలోపు సుమారు 75వేల రూపాయలు వాళ్ల కుటుంబానికి అందు తా యన్నారు. ఆ తరువాత అమ్మాయి ఉన్నత చదువులకు వారి అవసరాలకు ఉపయోగపడనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని అందరి సహకారంతో అద్రాస్‌పల్లిలో ఆర్థిక ఇబ్బందులతో మరణించిన వారి కుటుంబం నుంచి ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. అందరి సహకారంతో సేవలు అందిస్తూ ముందుకు వెళతానని జి.హన్మంతరెడ్డి తెలిపారు.

## ప్రజలకు న్యాయ సేవలు అందించడమే లక్ష్యం

-చేవెళ్ల కోర్టులో బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు జడ్జీలు

-సీనియర్ సివిల్ జడ్జి మహేశ్ నాథ్ సూచన

**చేవెళ్ళ, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ప్రజలకు నిష్పక్షపాతమైన సత్వర న్యాయ సేవలు అందించడమే లక్ష్యంగా న్యాయవాదులు పనిచేయాలని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి మహేశ్ నాథ్ సూచించారు. సొమవారం చేవెళ్ల కోర్టులో చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జిగా మహేశ్ నాథ్, జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీదేవి మానసలు నూతనంగా భాద్యతలు చేపట్టారు. చేవెళ్ల జడ్జీగా పనిచేస్తున్న జీవన్ సూరజ్‌సింగ్ షాద్‌నగర్‌కు బదిలీపై వెళుతున్నందున వీడ్కోలు పలికారు. నూతనంగా చేవెళ్ల కోర్టుకు బదిలీపై వచ్చిన జడ్జీలకు స్వాగతం పలుకుతూ, బదిలీపై వెళ్తున్న జడ్జికి చేవెళ్ల కోర్టు న్యాయవాదులు విడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి మహేశ్ నాథ్ మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంత ప్రజలకు అందుబాటులోకి న్యాయ వ్యవస్థను మరింత చేరువలోకి తీసుకువస్తామన్నారు.న్యాయం కోసం వచ్చిన ప్రజలకు సేవలు చేయాల్సిన భాద్యత న్యాయవాదులపై ఉందన్నారు.కేసుల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీదేవి, బార్ అసోసియోషన్ అద్యక్షుడు మదుసూదన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాధులు రాంరెడ్డి,రవీశంకర్‌గౌడ్, రఘునాథ్‌రెడ్డి, గురువారెడ్డి, శ్రీశైలం,బాలస్వామి, ఉపేందర్‌రెడ్డి,సంగప్ప, సంజీవరెడ్డి,రామక్రిష్ణా, గౌతంరెడ్డి, మల్లేష్, మహేష్‌గౌడ్, రవీందర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ జడ్జిగా బదిలైన చేవెళ్ల జడ్జీ జీవన్ సూరజ్‌సింగ్‌కు విడ్కోలు పలికిన చేవెళ్ల న్యాయవాదులు